


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3

## పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలనే వాడాలి





**-సూర్యాపేటలో జెవిఆర్ ఈ-బైక్స్ షోరూమ్ ప్రారంభం**

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే అని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెవిఆర్ ఈ మొబిలిటీ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు .పెట్రోల్, డీజిల్ వాహనాలతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్,నిర్వహణ తక్కువ ఖర్చు ఉండటంతో వాహనదారులు ఎలక్ట్రికల్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. ప్రపంచానికి పర్యావరణ కాలుష్యం ముప్పుగా మారిన నేపథ్యంలో విద్యుత్ వాహనాల వాడకం తప్పనిసరైందని అన్నారు. వాహన దారులకు నాణ్యమైన సేవలను అందించి వ్యాపా రంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనం తరం జెవిఆర్ ఈ బైక్స్ ఎండీ శింగంశెట్టి నీరజ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ తమ కంపెనీ ఎలక్ట్రిక్ బైక్స్ ను సామాన్యులకు అందు బాటులో ఉండేలా, పర్యావరణ హితమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో తయారు చేసినట్లు తెలిపారు .వాహన దారులు తమ కంపెనీ ఎలక్ట్రికల్ వాహనా లను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెవిఆర్, రామసాని శ్రీనివాస నాయుడు, దంతాల రాంబాబు, మాజీ ఎంపీపీ లక్ష్మిరామ కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, మౌనిక, రామకృష్ణ తదితరు లు పాల్గొన్నారు.

## శ్రీరామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



భానుపురి/సూర్యాపేట టౌన్

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిలో మట్టి విగ్రహాలతో పూజలు చేయాలని శ్రీరామ్ సేవా ట్రస్ట్ చైర్మన్ తోట శ్యాం ప్రసాద్ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక అలంకార్ సెంటర్ లోని బియ్యం దుకాణాల వద్ద శ్రీరామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బంకమట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా తమ ఇంట్లో మట్టి వినాయకుడిని పూజలు చేసి స్థానికంగా ఉన్న చెరువుల్లో కాలువలలో నిమజ్జనం చేయాలని చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నిమజ్జనం చేస్తే నీళ్లు కలుషితమైపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సేవా ట్రస్ట్ సభ్యులు మహంకాళి రమేష్, వీళ్లపాటి రమేష్, పోలా నరేష్, రేపాల యాదగిరి, ఓరుగంటి అనిల్, యామా లక్ష్మీనారాయణ, నడిపల్లి ప్రవీణ్ ,వందనపు రజనీకాంత్, మురారిశెట్టి శ్రీధర్, బూర్లె మధుసూదన్, పోతుగంటి మనోహర్, గుండా శంకర్ , పాలవరపు రంగనాథ్, కక్కిరేణి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా లో ఏ బి ఏ పి బలోపేతానికి సభ్యులు కృషి చేయాలి



భానుపురి /సూర్యాపేట టౌన్

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ను తెలంగాణా రాష్ట్రంలో ని అన్ని జిల్లాలో సంస్థ ను విస్తరించి బలోపేతం చేయాలనీ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీఫ్ కో ఆర్డినేటర్ రాచర్ల రమేష్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు , జాతీయ కోశాధికారి ఆర్ రవి రాజు లు అన్నారు. శనివారం సూర్యాపేట అయ్యప్ప స్వామి దేవాలయం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగు ముత్యంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ధర్మ ప్రచార సభ ను అన్ని జిల్లాలో శాఖ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ సంస్థ ద్వారా జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం లోని శుభరిమల దేవస్థానం బోర్డు తో చర్చలు జరుపుతూ భక్తులకు జరిగే ఇబ్బందులను వారికీ వివరిస్తూ పరిష్కారం అయేలా చూస్తున్నామన్నారు. శబరిమల దగ్గర మండల పూజ, మకరవిల్క్ సందర్బంలోనే కాకుండా ప్రతినెలా ఐదు రోజులు అన్నదానం నిర్వహిస్తున్న మని తెలిపారు. ఇట్టి కార్యక్రమం నకు భక్తులు అన్ని విధాలా సహకారం అందించాలని కోరారు. శబరిమల వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసేలా ఏ బి ఏ పి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ కమిటీ సభ్యులు గంగాధర్,, రాష్ట్ర కార్యదర్శి దూశెట్టి భాస్కర్ , కోశాధికారి పోతారాజుల రమేష్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు భూపతి శ్రీనివాస్, పి ఆర్ ఓ సంతోష్ కుమార్, కామాండెంట్ తిరుపతి,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్, కార్యదర్శి మాశెట్టి నరేష్, పి ఆర్ ఓ చౌదర్ రెడ్డి, కమాండెంట్ పులుసు ఎల్లేష్, సహాయ కార్యదర్శి అక్కల నరేష్, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు బెలీదే శ్రీనివాస్, కార్యదర్శి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఇస్లావత్ నగేష్,రాము, గురవయ్య జిల్లాకమిటి సభ్యులు సుంకాని శ్రీనివాస్, యాకుబ్ రెడ్డి సురుగురు శ్రీనివాస్, శ్యామ్, మల్లయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష లో సేవచేస్తూన్న వారిని , వివిధ జిల్లా నుండి వచ్చిన ప్రతినిధుల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా నుండి శబరిమల కు వెళ్లే స్వాముల రూట్ మ్యాప్ పోస్టర్, ఆహ్వాన పత్రిక కు సభలో ఆవిష్కరణ చేశారు.

## సామాజిక బాధ్యత చాటుకున్న డాక్టర్ మిన్న శివరామకృష్ణ

**- నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థులకు రూ 50 వేల ఆర్థిక సహాయం, పుస్తకాలు అందజేత**

**-నిరుపేద విద్యార్థులకు సమాజం కూడా తమ వంతు సహకారం అందించాలంటూ పిలుపు**

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ ఎంతోమందికి ప్రాణదానం చేసిన విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ లు మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు తమ సామాజిక బాధ్యతను మరోసారి చాటుకున్నారు. ఇటీవల పెన్పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులు భీపంగ యశ్వంత్ నీట్ లో 1301 ర్యాంకు సాధించి ఉస్మానియాలో, మామిడి ఇందు నీట్ లో 10150 ర్యాంకుతో గాంధీ హాస్పిటల్లో ఎంబిబిఎస్ సీట్లు సాధించడం పట్ల అభినందిస్తూ ఒక్కొక్కరికి రూ :25 వేల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు మొదటి సంవత్సరానికి ఉపయోగపడే పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులు ఉన్నత వైద్య విద్యలో సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు. వారు ఇరువురు పేదరికంలో ఉన్నారని చదువుకు నేందుకు పేదరికం అడ్డుకాకూడదని ఆలోచనతో తాము ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. సమాజం కూడా స్పందించి వారి వైద్యవిద్యకు సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరాలలో కూడా ఇరువురి విద్యార్థులకు కావలసిన సహాయ సహకారాలను తమ ద్వారా అందజేస్తామన్నారు. డాక్టర్ దంపతుల దాతృత్వం పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యవిద్యను విజయవంతంగా పూర్తి చేసి నిరుపేదలకు వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

భానుపురి/ సూర్యాపేట టౌన్



వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం తాళ్లగడ్డలో ఫ్లేవర్స్ కేఫ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కే ప్రజల అభిరుచికి అనుగుణంగా వివిధ రకాల రుచికరమైన షేక్స్, స్నాక్స్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఫ్లేవర్స్ కేఫ్ ప్రజల ఆదరణ పొందుతూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పట్టణ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామిడి ప్రదీప్ రెడ్డి,స్థానిక వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్, మహ్మద్ అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి,అనంతుల యాదగిరి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సాయికృష్ణ గౌడ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పడిదలరవి , గుంటూరు చిట్టి బాబు, గుణగంటి సైదులు గౌడ్, కక్కిరేణి యాదగిరి, బైరు రాజేష్, బైరు నిఖిల్, రాపర్తి సంజయ్, కక్కిరెని దేవేందర్, నిర్వాహకులు మారగోని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా వర్షాలు కురవాలని అయ్యప్ప స్వామి సన్నిధిలో వరుణ యాగం



భానుపురి/ సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని శబరి నగర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వారు ప్రార్థించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత ను పరామర్శించిన ఆర్యవైశ్య నాయకులు

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదత ఇటీవల నకిరేకల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు వెళ్ళి సందర్భంగా ప్రమాదవశాత్తు కాలుకు గాయాలు కావడంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా శనివారం ఆమె నివాసములో సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్యులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు పోతుగంటి వెంకటేశ్వర్లు వెంకటేశ్వర స్వామి యొక్క లడ్డు ప్రసాదం తో పాటు వినాయక చవితిని పురస్కరించుకొని బంకమట్టి వినాయకుని విగ్రహాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య నాయకులు కలకోట లక్ష్మయ్య, తప్పి గాంధి, బచ్చు పురుషోత్తం,వుప్పల శ్రవణ్ కుమార్, బచ్చు శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ, జర్నలిస్టులు కొండా శ్రీనివాస రావు,కొండ్లె కృష్ణయ్య లు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ కోసం పిడికిలెత్తిన విద్యార్థి లోకం






భానుపురి/సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సౌకర్యం ఉన్న చోట విద్యా వైద్య వ్యవస్థ తోపాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని సూర్యాపేట కు ఇచ్చిన బుల్లెట్ ట్రైన్ కాపాడుకు నేందుకు ఉద్యమం కొనసాగిస్తామంటూ పూర్వ విద్యా ర్థులు పట్టణంలో ర్యాలీగా కదం తొక్కారు. శనివారం బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో భాగంగా 30వ రోజు అమ్ ఆద్మీ పార్టీ నాయకులు దీక్షలో పాల్గొనగా వారికి సిటీ టాలెంట్ స్కూలు పూర్వ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ చదువు కునేందుకు దూర ప్రాంతం వెళ్లాలంటే విద్యా బోధన కంటే ప్రయాణాలే కష్టంగా మారుతున్నాయని అదే బుల్లెట్ ట్రైన్ సౌకర్యం ఉన్నట్లయితే గంటల వ్యవధి లోనే ప్రధాన నగరాలకు వెళ్లి చదువుని అభ్యసించి ఉద్యోగాలు కొనసా గించుకోవచ్చని వారు తెలిపారు. దీక్షను ఉద్దేశించి మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, సిపిఎం జిల్లా కార్యదర్శి పళ్ళు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ ఉద్యమంలో యువత విద్యార్థులు భాగస్వామ్యం కావడం అభినందనీ యమన్నారు. విద్యార్థి చేతులకు బుల్లెట్ ట్రైన్ ఉద్యమం చేరితే ప్రభుత్వాలు దిగిరావల సిందేనని వ్యాఖ్యా నించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొత్తబస్టాండు నుండి దీక్ష సుబ్ర వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. దీక్షలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఇందారపు రాజ మల్లయ్య, తన్నీరు వెంకన్న, అంజయ్య, శ్రీనివాస్, రుక్మంబర బాబు గౌడ్, వెలుగు వనిత, శోభారాణి, రవీందర్ నాయక్ లు పాల్గొనగా సంఘీభవంగా ధర్మార్జున్, జర్నలిస్టు భూపతి రాములు,సిటీ టాలెంట్ స్కూల్ కార్సుండెంట్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీధర్, చల్లమల్ల నరసింహ, మట్టపల్లి సైదులు, నాగయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బచ్చు పురుషోత్తం



భానుపురి /సూర్యాపేట టౌన్

శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి సోమ సుమన్ చిన్నారుల పట్టు వస్త్రాల మహోత్సవ కార్యక్రమం శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం నీరజ దంపతులు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.

## ఆర్యవైశ్యులు శ్రీ వాసవి రక్షణ కవచం లో భాగస్వామ్యం కావాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

శ్రీ వాసవి రక్షణ కవచం సోషల్ మీడియా పేద ఆర్యవైశ్యులకు రక్షణగా ఉంటుందని శ్రీ వాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తం తెలిపారు. శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా ఆర్యవైశ్యుల నుండి ప్రతినెల 100 రూపాయలు వసూలు చేసి ప్రతినెల ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి పదివేల రూపాయల సహాయం అందిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు శ్రీ వాసవి రక్షణ కవచం లో స్వచ్ఛందంగా 160 మంది సభ్యులుగా చేరారని తెలిపారు. సూర్యాపేటకు చెందిన నీలా రాజ్యలక్ష్మి ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో తొంటి ఆపరేషన్ నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. 500 మంది సభ్యులుగా చేర్చి ప్రతినెల 50 వేల రూపాయలు పేద ఆర్యవైశ్యులను గుర్తించి అందించనున్నట్లు తెలిపారు. అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్యులను సహాయం చేసేందుకు శ్రీ వాసవి రక్షణ కవచం లో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సభ్యులుగా చేరి సహకరించాలన్నారు. ఆసక్తి గలవారు సెల్: 9848022520 కు ఫోన్ పే చేయాలని తెలిపారు.



## విమోచనం కాదు... తెలంగాణ ముమ్మాటికీ విద్రోహమే

భానుపురి ,, సెప్టెంబర్ 12:

1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు జరిగింది విమోచనమో, విలీనమో కాదని, ప్రజలకు జరిగింది ముమ్మాటికీ విద్రోహమేనని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17ను జిల్లా వ్యాప్తంగా చీకటి రోజు (విద్రోహ దినం)గా పాటించాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ఈదులూరు గ్రామంలోని బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఒకవైపు నిజాం, రజాకార్ల అరాచకాలు.. మరోవైపు దొరలు, భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ ప్రజలు భూమి, భుక్తి, విముక్తి కోసం చారిత్రక సాయుధ పోరాటం నిర్మించారని గుర్తుచేశారు. ఆపరేషన్ పోలో' పేరుతో ప్రవేశించిన భారత సైన్యం కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేసే క్రమంలో పెద్ద సంఖ్యలో రైతులను, సామాన్య ప్రజలను పొట్టనబెట్టు కుందని, అలాంటి దమనకాండ జరిగిన రోజు విమోచన ఎలా అవుతుందని ప్రశ్నించారు. బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం ఈ పోరాటాన్ని హిందూ-ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తోందని ధ్వజమెత్తారు. పాలకుల రాజకీయ ప్రచారానికి అమరవీరుల త్యాగాలను బలి చేయవద్దని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి, నాయకులు గజ్జి రవి, రావుల లింగయ్య, వేముల శంకర్, బూరుగు సత్తయ్య, సిలువేరు జానయ్య, బొంగరాల నర్సింహా, శ్రీను, చంద్రయ్య, అంజయ్య, మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

భానుపురి , సెప్టెంబర్ 12:



నిద్రమత్తులో కారు నడపడంతో ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మండలంలో ని ఐటిపాముల వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని మియాపూర్ కు చెందిన విశ్వేశ్వరరావు, జైకర్ నందిగామ నుంచి హైదరాబాద్‌కు కారులో బయలుదేరారు. ఐటిపాముల వద్ద కారు నడుపుతున్న జైకర్ నిద్రమత్తులో ఉండటంతో ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. దీంతో కారులో ఉన్న ఇద్దరూ తీవ్రంగా గాయపడి వాహనం లోనే ఇరుక్కుపోయారు. సమాచారం అందుకున్న కట్టంగూర్ పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి ఇద్దరినీ కారులో నుంచి బయటకు తీశారు. 108 సిబ్బంది పైలట్ మహేష్, ఈఎంటీ శ్రీనివాస్ క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సీతారాం ఏచూరి జీవితం త్యాగాలమయం-జూలకంటి రంగారెడ్డి

భానుపురి/మిర్యాలగూడ

మానవ జాతి బానిసత్వం నుండి పెట్టుబడిదారీ కబంధహస్తాల నుండి విముక్తి చెందాలని అందుకు మార్క్సిజమే హోదాకారి అని నమ్మిన ప్రపంచ మేధావి సీతారాం ఏచూరి జీవితం త్యాగాల మాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ సోషలిజమే మానవాళి విముక్తికి దోహదకారి అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న ప్రపంచం మెచ్చిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) రాష్ట్ అన్నారు. దేశంలో మతోన్మాద శక్తులు పెరగకుండా లౌకిక తత్వానికి హాని కలగకుండా పోరాటాలకు ఆయన రూపకల్పన చేశారని తెలిపారు. పార్లమెంట్లో సభ్యుడుగా ఎన్నికై ప్రజావాణిని వినిపించిన గొప్ప నాయకుడని అన్నారు. నేటి పాలకులు ఆయన రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ఎండగట్టాలని వారు కోరారు. కమ్యూనిస్టు పార్టీ నుండి దేశ ప్రతినిధిగా అనేక అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని కమ్యూనిజం విశిష్టతను ప్రపంచానికి చాటాడని ఆయన తెలిపారు. పార్లమెంట్లో ఏ చూరి ఉండాలని అందుకు తమ పార్టీ నుండి ఎన్నిక చేస్తావని కాంగ్రెస్ అధిష్టానం చెప్పినప్పటికీ దాన్ని తృణప్రాయంగా భావించి వదిలివేసిన మహా వ్యక్తి అని ఆయన వివరించారు.



వర్తమాన పరిస్థితులను ఆకలింపు చేసుకొని వాటికి తగ్గట్టుగా ఉద్యమాలు చేపట్టడం జరిగిందని ఆయన బాటలో కార్య కర్తలు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్, పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, సిఐయు టి తిరుపతి రామ్మూర్తి, సిపిఎం నాయకులు జీవీ రెడ్డి, రమేష్, రామకృష్ణ, టాప్రా నాయకులు కేశవులు రెడ్డి, ల్యాబ్ సిఐటి నాయకులు శ్రీనివాసరావు, వేణు, బుడిగ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిన్లాండ్ విద్యా పర్యటనకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి ఎంపిక

-ఏ ప్రాధాన్యత విద్యా సదస్సుకు ప్రాతినిధ్యం

భానుపురి , సెప్టెంబర్ 12:

తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టీచర్స్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ -- ఫిన్లాండ్ (బ్యాచ్--2)కు కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఆలేరు పాఠశాలకు చెందిన రెడ్డిపల్లి సైదులు (స్కూల్ అసిస్టెంట్) ఎంపికయ్యారు. పాఠశాల విద్యలో అంతర్జాతీయ స్థాయి ఉత్తమ విధానాలను అధ్యయనం చేయడం, ఉపాధ్యాయుల వృత్తిపరమైన సామర్థ్యాలను మరింత పెంపొందించడం, ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న ఆధునిక విద్యా పద్ధతులను తెలుసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. ఫిన్లాండ్‌తో పాటు సింగపూర్, వియత్నాం, జపాన్ దేశాల్లో విద్యా విధానాలను పరిశీలించేలా ఈ ఎక్స్‌పోజర్ విజిట్‌ను రూపొందించారు.ఫిన్లాండ్ బ్యాచ్--2 పర్యటనకు ఎంపికైన 33 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ల జాబితాలో ఆర్. సైదులు చోటు దక్కించుకున్నారు. పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 3 వరకు నిర్వహించ నున్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు పర్యటనలో భాగంగా ఫిన్లాండ్‌లోని విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, పాఠశాలల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన పొందనున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు సంబంధిత ఉపాధ్యాయులు అవసరమైన యన్.ఓ.సి.ను సంబంధిత అధికారుల నుంచి పొందాలని విద్యాశాఖ ఆదేశించింది. ఆర్.సైదులు ఫిన్లాండ్ విద్యా పర్యటనకు ఎంపిక కావడం పట్ల కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

